# ట్రాఫిక్ నియంత్రణ బాగుంటే.. నగరం అభివృద్ధి సాధిస్తుంది - వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్





వరంగల్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ బాగుంటే నగరం అభివృద్ధి సాధించడంతో పాటు, పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ట్రాఫిక్ అధికారులతో కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ట్రి సిటీ పరిధిలో ట్రాఫిక్ సిగ్నల్స్ వాటి పనితీరు, ప్రధాన జంక్షన్లతో పాటు ట్రాఫిక్ సిబ్బంది. పనితీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ట్రాఫిక్ ఏసిపి మధుసూధన్ పోలీస్ కమిషనర్ కు వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సంబంధిత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు, ట్రాఫిక్ అధికారులు నిర్వర్తించాల్సించిన విధులు పలు సూచనలు చేసారు. ఇందులో ముఖ్యంగా అనవరస చాలన్లు విధించడం తగ్గిస్తూనే ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే జరిమానాలు విధించాలని. కేవలం ద్విచక్ర వాహనదారులపై దృష్టి సారించకుండా కార్లుతో పాటు ఇతర వాహనాలపై ట్రాఫిక్ అధికారులు దృష్టి పెట్టాలని, త్వరలో స్టాప్ లైన్లు మరియు జీబ్రా లైన్లను ఏర్పాటు చేయబడుతుందని, రాబోవు జనవరి మొదటి తారీకు నుండి స్టాప్ లాన్లు దాటి ముందుకు వస్తే జరిమానాలు విధించాలని, అలాగే ప్రతి కూడళ్ళలోను ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని, ఫ్రీ లెఫ్ట్ నిబంధనను అతిక్రమిస్తే జరిమానా తప్పదని, ముఖ్యంగా అధికారులు సమస్యను అధ్యయనం చేసి పరిష్కార మార్గాన్ని వెతకాలని, అలాగే జంక్షన్లల్లో ఆటోలు నిలిపి వేయకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు ఆటో డ్రైవర్ల అడ్డాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, వాహన పార్కింగ్ కోసం ప్రధాన రోడ్డు మార్గాల్లో మార్జిన్ లైన్లను గీయించి మార్జిన్ లైనులోనే వాహనాలు పార్కింగ్ చేసే విధంగా తగు ప్రచారం చేయాలని, అలాగే బ్యాంకులు, వైన్ షాపు మరియు బార్ల ముందుగా వాహనాల క్రమబద్ధీకరణ చేసేందుకుగా సంబంధిత యాజమాన్యం ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని ఏర్పాటు చేసుకోనే విధంగా అధికారులు తెలపాలని, రాబోవు రోజుల్లో ట్రాఫిక్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి ఇన్స్ స్పెక్టర్ అధికారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేస్తారని, త్వరలో హైదరాబాద్ తరహాలోనే ఆపరేషన్ రోప్ నిర్వహించబడుతుంది. ఈ ఆపరేషన్లో భాగంగా నగరంలో ప్రధాన రహదారుల్లో వాహనాల రాకపోకలు సజావుగా కొనసాగటానికి, ప్రమాదకరమైన రీతిలో అనుమతించని ప్రదేశాల్లో నిలిపిన వాహనాలను తరలించడం, మోటారు వాహనాలు, చిరు వ్యాపారులు, వ్యాపార సంస్థలు రహదారుల ఆక్రమణను నిరోధించడమే ఆపరేషన్ రోప్ ప్రధాన ఉద్యేశమని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ సమావేశంలో ట్రాఫిక్ ఇంచార్జ్ అదనపు డిసిపి పుష్పారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి మధుసూధన్, వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు బాబులాల్, రవికుమార్, రామకృష్ణ, ఆర్.ఐ శేకర్ బాబు, ఇతర ఇన్స్పెక్టర్లు. కరుణాకర్, విజయ్ కుమార్, ఎస్.ఐ ఆర్.ఎస్.ఐలు పాల్గొన్నారు.